క్లుప్తంగా

మతసామరస్యాన్ని చాటుకున్న జవాన్



వేడుకల్లో అధ్యాపకులు, విద్యార్థులు, (ఇన్‌సెట్‌లో) ఇర్ఫాన్

కొడకండ్ల: ముస్లిం కుటుంబానికి చెందిన బీఎస్‌ఎఫ్ జవాన్ వినాయక విగ్రహాన్ని అందించి మతసామరస్యాన్ని చాటుకున్నాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీతారాంపురం గ్రామానికి చెందిన మహ్మద్ ఇర్ఫాన్ టీజీఆర్‌ఎస్ బండారుపల్లిలో చదువుకుని ప్రస్తుతం రాజస్తాన్ రాష్ట్రంలోని బికనీర్‌లో బీఎస్‌ఎఫ్ సోల్జర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కొడకండ్ల మండలకేంద్రంలోని టీజీఆర్‌ఎస్ బాలికల గురుకులంలో వినాయక చవితి వేడుకలకు గణపతి విగ్రహాన్ని కానుకగా ఇచ్చి మతసామరస్యాన్ని చాటుకున్నాడు. ఇర్ఫాన్ వినాయక విగ్రహాన్ని అందించడం పట్ల ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్‌తో పాటు స్థానికులు అభినందించారు. ఇర్ఫాన్ అందించిన విగ్రహానికి అధ్యాపకులు, విద్యార్థులు పూజలు నిర్వహించి వేడుకలు నిర్వహించుకున్నారు.

ప్రమాదవశాత్తు వాగులో పడిన లారీ

జనగామ రూరల్: ప్రమాదవశాత్తు అదుపు తప్పి వాగులోకి లారీ దూసుకెళ్లి బోల్తాపడిన ఘటన గురువారం గానుగుపహాడ్–హుస్నాబాద్ బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర నుంచి ఏపీకి ముడి ఇనుముతో వెళ్తున్న లారీ గానుగుపహాడ్ అసంపూర్తిగా ఉన్న తాత్కాలిక రోడ్డుపై వెళ్తోంది. కాగా, వర్షాలకు బురదమయమైన రోడ్డుపై వెళ్తున్న లారీ ఒక్కసారిగా అదుపు తప్పి వాగులో బోల్తాపడింది. డ్రైవర్ తప్పించుకుని ప్రాణాలతో బయట పడ్డాడు. సుమారు రూ.10 లక్షల విలువ చేసే ముడి ఇనుము వాగులో పడిపోయింది. విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్, బీజేవైఎం నాయకులు మహిపాల్, రాంకోటి, బ్రిడ్జి నిర్మాణ సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కర్నాకర్ ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన నాయకులు

జనగామ: జిల్లాకు నూతనంగా వచ్చిన అదనపు కలెక్టర్ పి.బెన్షాలోమ్‌ను పలువురు నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. దిశ కమిటీ మెంబర్ బక్క శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్దిరాములు, మోర్తాల ప్రభాకర్, నోముల రాజుగౌడ్, బిర్రు సత్యనారాయణ, బోరెల్లి సిద్దులు ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



నర్మెట: వాహనదారులు మద్యం తాగి నడపరాదని, సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ఎస్సై నైనాల నగేష్ అన్నారు. మండల కేంద్రం చౌరస్తాలో గురువారం సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేసిన ఆయన పలుసూచనలు చేశారు. నర్మెట–జనగామ రహదారిలో గానుగుపహాడ్ వాగులో లారీ పడిపోవడంతో వాహనాలను వెల్దండ మీదుగా మళ్లించారు. ఆయన వెంట సిబ్బంది రహమత్ అలి, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

రాణు నాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలి

జనగామ రూరల్: పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా గిరిజన మహనీయుడు జాటోత్ రాణు నాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్ కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. బానోత్ మహేందర్. ధరావత్ భిక్షపతి, కొర్ర రంగయ్య ,భూక్యా రాజు , ధరావత్ ప్రకాష్, చంద్రశేఖర్ బానోత్ భిక్షపతి ఉన్నారు.

'దుష్ప్రచారం తగదు'

దేవరుప్పుల: ప్రజాపాలన పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు ఛీదరించుకుంటున్న తరుణంలో బీఆర్‌ఎస్ మండల నాయకులపై కాంగ్రెస్ సోషల్ మీడియా పేరిట దుష్ప్రచారం చేయడం తగదని సింగరాజుపల్లి బీఆర్‌ఎస్ నాయకులు విమర్శించారు. గురువారం గ్రామంలో విలేకరుల సమావేశంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు మేకపోతుల నర్సింహ, మాజీ వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్‌రెడ్డి, యూత్ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడారు. ఊరు, పేరు లేని సెల్ నంబర్లతో సోషల్ మీడియాలో బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి పాటుపడుతున్న పల్ల సుందర్‌రామిరెడ్డిపై అర్థరహిత విమర్శలను తీవ్రంగా ఖండించారు. మల్లేష్, ఎల్లప్ప, కత్తుల సోమిరెడ్డి, మేడ రాజు, నోముల వీరన్న, సోమ రాజు. రాములు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాథులు

జనగామ: గుండ్లగడ్డ 29వ వార్డులో పూజలు చేస్తున్న భక్తులు



జనగామ: శ్రీరాంనగర్ కాలనీ మండపంలో పూజలు చేస్తున్న భక్తులు



స్టేషన్‌ఘన్‌పూర్: కొత్తపల్లిలో గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు



సాక్షి నెట్‌వర్క్: గణపతి నవరాత్రి ఉత్సవాలు బుధవారం జిల్లా వ్యాప్తంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇంటింటా, వాడవాడలా బొజ్జ గణపయ్యలను ప్రతిష్ఠించిన భక్తులు గణనాథులకు తొలిపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మంటపాల్లో గణనాథులు కొలువుదీరారు. కాగా, వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పలువురు మట్టిగణపతి ప్రతిమలను భక్తులకు పంపిణీ చేశారు.



రఘునాథపల్లి: వేడుకల్లో పాల్గొన్న భక్తులు



పాలకుర్తి టౌన్: గూడివాడ చౌరస్తాలో విఘ్నేశ్వరస్వామి మండలంలో ఉత్సవ కమిటీ సభ్యులు



జనగామ: 8వ వార్డు ప్రగతి యూత్ ఆధ్వర్యంలో..



జనగామ: జీఎంఆర్ కాలనీలో..



చిల్పూరులో..



జఫర్‌గఢ్‌లో..



చిల్పూరు: చిన్నపెండ్యాలలో గణపతి విగ్రహ దాత దామోదర్‌తో భక్తులు



లింగాలఘణపురం: మండల కేంద్రంలో కొలువుదీరిన గణనాథుడు



బచ్చన్నపేటలో..



నర్మెట: వెల్దండలో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో..



జనగామ: జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో..



దేవరుప్పుల ప్రశాంతి హైస్కూల్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: విఘ్నేశ్వర మండపం వద్ద అన్నదానం ప్రారంభిస్తున్న సీఐ జి.వేణు



స్టేషన్‌ఘన్‌పూర్: ఇప్పగూడెంలో..





పాలకుర్తి టౌన్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయకుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దంపతులు, ఝాన్సీరెడ్డి



జనగామ: మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి సేవా సమితి సభ్యులు



జనగామ: గో గ్రీన్ జనగామ ఆధ్వర్యంలో..



జనగామ: ఆర్యవైశ్య మహాసభ, లక్ష్మీగణపతి అన్నప్రసాద వితరణ సేవాసమితి ఆధ్వర్యంలో..



జఫర్‌గఢ్: ఆర్యవైశ్య భవనంలో..



జనగామ: ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న విద్యార్థులు



కొడకండ్ల: జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం



జనగామ: 21వ వార్డులో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



ఘన్‌పూర్ బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న ఉత్సవ సమితి బాధ్యులు



శివునిపల్లి బరోడా బ్యాంకు వద్ద..

యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు



రాస్తారోకో చేస్తున్న రైతులు



వ్యవసాయశాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న మాజీమంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో రైతు సహకార సంఘం గోదాం వద్దకు గురువారం తెల్లవారుజామున చేరుకున్న రైతులు పడిగాపులు కాశారు. సొసైటీ సీఈఓ సత్యనారాయణరెడ్డి వచ్చి యూరియా లోడు రావడం లేదని చెప్పి, గోదాం వద్ద 'ఈ రోజు యూరియా లేదు' అనే బోర్డు పెట్టించారు. దీంతో రైతులు ఆగ్రహంతో రాజీవ్ చౌరస్తాకు చేరుకొని రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో ఎస్సై పవన్‌కుమార్ రైతులకు సర్దిచెప్పి రాస్తారోకో విరమింప జేశారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫెయిల్..
మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

యూరియా సరఫరాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫెయిల్ అయ్యాయని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలో తొర్రూరులో ఎరువుల కోసం ప్రాథమిక వ్యవసాయ సంఘం సొసైటీ వద్ద క్యూలో నిల్చున్న రైతులు వాహనంలో వెళ్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆపి ఎరువుల కోసం పడుతున్న ఇబ్బందులను తెలిపారు. వెంటనే వ్యవసాయశాఖ అధికారులకు దయాకర్‌రావు ఫోన్ చేసి రైతులకు తక్షణమే యూరియా అందజేయాలని కోరారు.

ఓపీఎస్ తీసుకురావాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జనగామ: ఉద్యోగుల పదవీ విరమణ తర్వాత జీవిత బీమాకు భద్రతగా ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని టీజీఈజేఏసీ చైర్మన్ ఖాజా షరీఫ్ కోరారు. సెప్టెంబర్ 1వ తేదీన సీపీఎస్ అంతం ఓ పీఎస్ పంతం అనే నినాదంతో జరుపతలపెట్టిన కార్యక్రమానికి సంబంధించి గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఖాజాషరీఫ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. అదేరోజు హైదరాబాద్ లలిత కళాతోరణంలో జరిగే మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో టీజీఈ జేఏసీ ప్రతినిధులు కొర్నేలియస్, చంద్రశేఖర్‌రావు, మహిపాల్‌రెడ్డి, వెంకటేశ్, ఎల్లారెడ్డి, రాంరెడ్డి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలతోనే దేశాభివృద్ధి



జనగామ: అన్నదాతలతోనే దేశాభివృద్ధి చెందుతుందని, అందరూ కడుపు నిండా తిండి తింటారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. గురువారం మార్కెట్ యార్డులో పని చేస్తున్న హమాలీ కార్మికులు, దడువాయిలు, స్వీపర్లు 326 మందికి దుస్తులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు మోకు కనకారెడ్డి , ప్రత్యేక శ్రేణి అధికారి జీవన్‌కుమార్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

రక్తదానం



రక్తదానం చేస్తున్న ప్రవీణ్‌కుమార్

బచ్చన్నపేట: ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, భారతిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకుడు బొడ్డు ప్రవీణ్‌కుమార్ గురువారం బ్లడ్ బ్యాంకులో రక్తదానం నిర్వహించారు. అనంతరం పేదలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్ అత్యధిక సీట్లతో గెలిచి మళ్లీ వైఎస్ రాజ్యం తీసుకురావడం ఖాయమని అన్నారు.

సాగునీటి కోసం పాదయాత్ర

● మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

లింగాలఘణపురం: సాగునీటి కోసం ఈ నెల 31వ తేదీన వేలేరు నుంచి గండిరామారం వరకు పాదయాత్ర చేస్తానని మాజీ ఎమ్మెల్యే రాజయ్య ప్రకటించారు. గురువారం పలు గ్రామాల్లో ఊరూరా సంక్షేమ ఫలాలు–ఇంటింటికి కేసీఆర్ పథకాలు అనే కార్యక్రమాన్ని చేపట్టి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయంలో రూ.104 కోట్లతో గండిరామారం రిజర్వాయర్‌ను చేపట్టి తరిగొప్పుల, ఉప్పుగల్, ధర్మసాగర్ మండలాల్లోని గ్రామాలకు సాగునీరు అందించాల్సి ఉండగా నేటికి అందడంలేదని, అందుకు నిరసనగా పాదయాత్ర చేపడుతానని అన్నారు. శ్రీనివాసు, సంపత్, నాయకులు పాల్గొన్నారు.

రూ.2 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం

● వినియోగించలేని దుస్థితి
● వాగు ఉధృతికి తెగిన తాత్కాలిక రోడ్డు



బ్రిడ్జిపై ప్రమాదకరంగా విద్యుత్ మెయిన్ లైన్ తీగలు



తెగిన రోడ్డుతో నిలిచిన రాకపోకలు

రఘునాథపల్లి: మండలంలోని మేకలగట్టు వద్ద రెండేళ్ల క్రితం రూ. 2 కోట్ల బ్రిడ్జి నిర్మాణం చేపట్టినా వినియోగించలేని దుస్థితి. బ్రిడ్జి పై 33/11 కెవి విద్యుత్ మెయిన్ లైన్ కిందకు ఉండటంతో నిర్మాణం పూర్తయినా ఏడాదిగా రాకపోకలు నిలిపివేశారు. నిర్మాణ సమయంలోనే విద్యుత్ లైన్ ఎత్తు పెంచాల్సి ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. నిధులు ఇవ్వకుండా పనులెలా చేస్తామని ఎన్పీడీసీఎల్ అధికారులు, తామేమి చేస్తామని ఆర్ అండ్‌బీ అధికారుల నిర్లక్ష్య వైఖరి ప్రజలకు శాపంగా మారింది. బ్రిడ్జిపై రాకపోకలు మూసివేసిన ఆర్‌అండ్‌బీ అధికారులు కింది నుంచి ప్రత్యామ్నాయంగా మట్టి రోడ్డు వేశారు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద ప్రవాహంతో రోడ్డు తెగిపోయి మేకలగట్టు నుంచి గిద్దబండతండాకు రాకపోకలు నిలిచిపోయాయి. యుద్ధ ప్రాతిపాదికన బ్రిడ్జిపై ఉన్న మెయిన్‌లైన్ ఎత్తు పెంచి రాకపోకలు సాగేలా చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యపై ఆర్‌అండ్‌బీ డీఈ అశోక్‌కుమార్‌ను వివరణ కోరగా బ్రిడ్జిపై మెయిన్ లైన్ ఎత్తు పెంచేందుకు అవసరమగు మెటీరియల్ కూడా వచ్చిందన్నారు. వర్షాల కారణంగా జాప్యం జరుగుతుందని, త్వరలో పనులు పూర్తి చేసి బ్రిడ్జిని వినియోగంలోకి తీసుకవస్తామని తెలిపానే.

వ్యక్తిని కాపాడిన ట్రాఫిక్ పీసీ



జనగామ: పట్టణంలోని ఆర్టీసీ జంక్షన్ సమీపంలో ఓ వ్యక్తి బస్సు కింద పడబోతున్న సమయంలో అక్కడే ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ శివకుమార్ అప్రమత్తతో నిండు ప్రాణాలు దక్కాయి. పట్టణానికి చెందిన ఓ వ్యక్తి అటుగా వెళ్తున్న బస్సు దాటే క్రమంలో ప్రమాదవ శాత్తు ముందు టైరు కింద పడబో తుండగా, ట్రాఫిక్ పీసీ అతన్ని లాగడంతో సెకను వ్యవధిలో ప్రాణాపాయ ం నుంచి తప్పించుకున్నాడు.

పట్టణ మాదిగ కుల సంఘం ఎన్నిక

జనగామ: జనగామ పట్టణ మాదిగ కుల సంఘం ఎన్నిక ప్రక్రియ గురువారం జరిగింది. సంఘ అధ్యక్షుడిగా ఉడుగుల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా గాదె పాక రాంచందర్, కోశాధికారిగా మల్లిగారి మధు, ఉపాధ్యక్షులుగా బొట్ల నర్సిం గరావు, జేరిపోతుల కుమార్, సౌడా కొండయ్య, గాదెపాక కృష్ణ, బొట్ల శేఖర్, కార్యనిర్వాహణ కార్యదర్శులు తిప్పారపు విజయ్ కుమార్, గిరిమల్లె రాజు, రొడ్డ కిష్టయ్య, బొట్ల మల్లయ్య, ఉడుగుల ఎల్లేష్‌తోపాటు ప్రచార కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, ముఖ్య సలహాదారులను ఎన్నుకున్నారు.

రోడ్లను బాగు చేయడంలో ప్రభుత్వం విఫలం

జఫర్‌గఢ్: గ్రామాల్లో అధ్వానంగా తయారైన రోడ్లను బాగు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ పేర్కొన్నారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తమ్మడపల్లి (జి), తిమ్మంపేట గ్రామ శివారుల్లో అధ్వానంగా ఉన్న ప్రధాన రహదారులను బీజేపీ నాయకులు, కార్యకర్తలు గురువారం సందర్శించడంతో పాటు బురుద రోడ్లపై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు.

డీజే నిర్వాహకుల బైండోవర్

చిల్పూరు: గణేష్ మండపాల వద్ద డీజేలను ఏర్పాటు చేయొద్దని హెచ్చరించినప్పటికీ ఖాతరు చేయకుండా ఏర్పాటు చేసిన నిర్వాహకులను గురువారం తహసీల్దార్ విజయ్‌కుమార్ ఎదుట స్థానిక ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీ ఆదేశాల మేరకు ఇటీవల డీజే యజమానులతో సమావేశం నిర్వహించి హెచ్చరికలు జారీ చేసినా మండపాల వద్ద వాటిని ఏర్పాటు చేసిన వారిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.

గణపతి ఉత్సవాల్లో డీజే నిషేధం

పాలకుర్తి టౌన్: పాలకుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాలల్లో డీజేలు నిషేధించినట్లు ఎస్సై దూలం పవన్‌కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో డీజే, సౌండ్ సిస్టమ్, ఆపరేటర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

సంక్షిప్త సమాచారం

అమరవీరుల త్యాగ ఫలమే ఉచిత విద్యుత్

సాక్షి నెట్‌వర్క్: బషీర్బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగ ఫలమే నేడు రైతాంగానికి ఉచిత విద్యుత్ అందుతుందని సీపీఎం , సీపీఐ నాయకులు అన్నారు. గురువారం పలు మండలాల్లోని ఆయా పార్టీల కార్యాలయాల వద్ద విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బ్యాంకింగ్‌పై అవగాహన కలిగి ఉండాలి

స్టేషన్‌ఘన్‌పూర్: బ్యాంకింగ్ రంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని శివునిపల్లి ఎస్‌బీఐ మేనేజర్ రవీందర్ అన్నారు. నమిలిగొండ శివారులోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఫైనాన్షియల్ లిటరసీపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

పంచాయతీల్లో ఓటరు జాబితా ప్రదర్శన

సాక్షి నెట్‌వర్క్: జిల్లాలోని పలు గ్రామాల్లో గురువారం గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఆయా గ్రామాల్లో కార్యదర్శులు ఓటరు జాబితాను నోటీస్ బోర్డులపై అంటించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు వార్డుల్లో ఉంటే ఒకే వార్డులోకి వచ్చే విధంగా ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

ఉపాధ్యాయుడిని డిప్యుటేషన్‌పై పంపించాలి

బచ్చన్నపేట: చిన్నరామన్‌చర్ల గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను డిప్యుటేషన్‌పై మళ్లీ స్కూల్‌కు పంపించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో ఎంపీడీఓ వెంకటమల్లికార్జున్, ఎంఈఓ వెంకట్‌రెడ్డిలకు వినతి పత్రాలు అందజేశారు.

వైభవంగా పద్మశాలీల బోనాలు

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలో పద్మశాలి కులస్తులు బోనాల పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరంలా వినాయక చవితి పండగ తర్వాత పద్మశాలీ కులస్తులు బోనాలతో పోచమ్మతల్లి ఆలయానికి వెళ్లి మొక్కులు సమర్పించారు.

బమ్మెరలో దొంగ ఓట్లను తొలగించాలి

పాలకుర్తి: మండలంలోని బమ్మెర గ్రామంలోఉన్న 486 అక్రమ ఓట్లను తొలగించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు జీపీ కార్యదర్శి యోగేందర్‌కు వినతి పత్రం అందజేశాచారు. అలాగే అయ్యంగారి పల్లెలో కూడా అక్రమ ఓట్లు నమోదయ్యాయని విన్నవించారు.

విద్యార్థులకు హెచ్‌బీ పరీక్షలు

నర్మెట: మాన్సింగ్‌తండా విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే)లో భాగంగా గురువారం రక్త పరీక్షలు నిర్వహించారు. పాఠశాలలోని 5వ తరగతి ఆరుగురు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించిన వైద్య సిబ్బంది పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఫార్మసిస్టు వెలంగిణి, ఏఎన్‌ఎం రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూములు కాపాడాలని వినతి

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రానికి చెందిన దళితులు తమకు చెందిన అసైన్డ్ భూములను కాపాడాలని కోరారు. ఈ మేరకు గురువారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు ఘన్‌పూర్‌లో వినతిపత్రం అందించారు.

ట్రాక్టర్‌పై నుంచి పడి జీపీ డ్రైవర్ మృతి

బచ్చన్నపేట: గ్రామ పంచాయతీ ట్రాక్టర్ పైనుంచి ప్రమాదవశాత్తు పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన జక్కుల అంజయ్య (48) జీపీకి మల్టీ పర్పస్ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఉదయం ట్రాక్టర్‌లో గ్రామంలోని చెత్తను సేకరించి డంపింగ్ యార్డులో వేసేందుకు వెళ్లాడు. మధ్యాహ్నం అటువైపు వెళ్లిన రైతులకు అంజయ్య ట్రాక్టర్ పక్కన మృతి చెంది కనిపించాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఘటనా స్థలం వద్దకు పోలీసులు వెళ్లి కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు.